సాక్షి
ఒడిశా
శనివారం, 3, అక్టోబర్, 2020

# ఐఐటీ క్యాంపస్‌లో స్వచ్ఛభారత్



**కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ప్రొఫెసరు ఆర్.వి.రాజ్‌కుమార్**

భువనేశ్వర్: మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఐఐటీ క్యాంపస్‌లో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. గాంధీ జయంతిని అంతర్జాతీయ అహింస దినంగా ఐక్య రాజ్య సమితి గుర్తించిందని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. స్వచ్ఛతతో పాటు పర్యావరణ పరిరక్షణ దైవారాధనతో సమానమని హితవు పలికారు. రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమంలో క్యాంపస్ వ్యాప్తంగా పరిశుభ్రత పరిరక్షణకు అందరం కట్టుబడి ఉంటామని అధ్యాపకులు, ఇతర సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

https://epaper.sakshi.com/2843466/Odisha/03-10-2020#page/1/2